క్లుప్తంగా

కలెక్టర్‌ను సన్మానించిన తహసీల్దార్



ఎర్రవల్లిచౌరస్తా: నూతన కలెక్టర్‌గా గురువారం బాధ్యతలు చేపట్టిన బీఎం సంతోష్ (ఐఏఎస్)ను ఇటిక్యాల తహసీల్దార్ వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఎస్‌ఐ అజిత్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిల్లో ప్రసవాలు పెంచాలి




మల్దకల్: ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యను మరింత పెంచాలని డాక్టర్ స్వరూపారాణి వైద్యసిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులు, బాలింతలకు వైద్యపరీక్షలు నిర్వహించి, అనంతరం సిబ్బందితో మాట్లాడారు. గ్రామాల్లో బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించి, గర్భిణులు నెలనెలా వైద్యపరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పౌష్టికాహారం తీసుకునే విధంగా వారికి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఉన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే చర్యలు తప్పవు



మానవపాడు: మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ రాము హెచ్చరించారు. గురువారం మండలంలోని చంద్రశేఖర్‌నగర్, శ్రీనగర్, కొర్విపాడు, మానవపాడు ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెంట్ లేకుండా, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యల తప్పవని హెచ్చరించారు. పిల్లలు వాహనాల జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసకోవాలని సూచించారు. రోడ్లపై ప్రయాణించే వారు రోడ్డ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపు కోసం పోరాడాలి



గట్టు: గెలుపు కోసం ప్రతి జట్టు చివరి దాకా పోరాడాలని, జట్టుగా సమిష్టి కృషితో విజయం వస్తుందని వైస్ ఎంపీపీ సుమతి తెలిపారు. గురువారం బోయలగూడెంలో కబడ్డీ పోటీలను ఆమె, సర్పంచు రాణి ప్రారంభించారు. గ్రామంలో లక్ష్మీవేంకటేశ్వరస్వామి జాతర సందర్భంగా కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచు వెంకటేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కల్లు గుడిసె దగ్ధం

గద్వాల క్రైం: గుర్తు తెలియని వ్యక్తులు కల్లు గుడిసెను దగ్ధం చేసిన ఘటన గద్వాల మండలంలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు.. మేలచెరువుకు చెందిన రాంచందర్ గౌడు గ్రామంలో కల్లుదుకాణం ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. గురువారం తెల్లవారు జామున గుర్తు తెలియని దుండగులు గుడిసెకు నిప్పంటించారు. ఈ ప్రమాదంలో రూ.10 వేలనష్టం చోటు చేసుకున్నట్లు పేర్కొన్నాడు. ఈ ఘటనపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

ఇరు వర్గాల దాడి

ధరూరు: ఇరు వర్గాలు చేసుకున్న దాడిలో గాయపడిన వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన మండలంలోని జాంపల్లిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసు కథనం మేరకు.. జాంపల్లికి చెందిన భార్యాభర్తలు సత్యమ్మ, చెన్నయ్య, మరో వర్గానికి చెందిన లక్ష్మారెడ్డి, కప్పల చెన్నయ్యలు పరస్పరం దాడులకు పాల్పడ్డారు. అకారణంగా తమపై దాడి చేశారని ఆరోపిస్తూ సత్యమ్మ, చెన్నయ్యలు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివానందం గౌడ్ తెలిపారు.

యువకుడి అదృశ్యం

ధరూరు: గత రెండు రోజుల క్రింతం నెట్టెంపాడుకు చెందిన మోనేష్ (22) అదృశ్యమైనట్లు రేవులపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 2న ఇంటి నుంచి వెళ్లిన మోనేష్‌ను కుటుంబ సభ్యులు బంధువుల ఊళ్లలో, చుట్టు పక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకి లభించ లేదు. దీంతో కుటుంబ సభ్యులు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యువకుడు అదృశ్యమైనటుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివానందంగౌడ్ తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దు : ఎమ్మెల్యే విజేయుడు
- ప్రజాపాలన సభలకు విశేష స్పందన
- దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



మునుగాలలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

మానవపాడు: మండలంలోని పల్లెపాడు, చండూరు, కొర్విపాడు గ్రామాలలో ఎమ్మెల్యే విజయుడు దరఖాస్తుల కార్యక్రమం పరిశీలించారు. మండలంలో 1583 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

అలంపూర్ రూరల్: దరఖాస్తులు ఇచ్చేందుకు వ చ్చిన ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని ఎ మ్మెల్యే విజేయుడు తెలిపారు. అలంపూర్ మండలంలోని లింగన్‌వాయిలో ప్రజా పాలన కార్యక్రమా న్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా దర ఖాస్తులను ఆయన స్వీకరించారు. సమస్యలను సా మరస్యంగా పరిష్కరించాలని సూచించారు. అలంపూర్ మండలంలోని లింగన్‌వాయి, శింగవరం-1, శిగవరం-2 గ్రామాల్లో గురువారం ప్రజాపాలన చేపట్టారు. ప్రజా పాలనలో 1887 దరఖాస్తులు వ చ్చినట్లు తహసీల్దార్ మంజుల, ఎంపీఓ చంద్రకళ తెలిపారు. 5వ తేదీ శుక్రవారం క్యాతూర్‌లోని రైతు వేదికలో ప్రజాపాలన నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

ఎర్రవల్లిచౌరస్తా: అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఇటిక్యాల మండలంలోని మునుగాల, చాగాపురం గ్రా మాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అధికారులు ప్రతి దరఖాస్తును పరిశీలించి వారికి తప్పకుండా రసీదును ఇవ్వాలని సూచించారు. ఎర్రవల్లి మండలం కొండేరులో మాజీ ఎంపీ మందా జగన్నాథం ప్రజా పాలన ప్రారంభించారు. చాగాపురంలో1439, మునుగాలలో 907, జింకలపల్లిలో 991, కొండేరులో 1165 దరఖాస్తులు వచ్చిన ట్లు అధికారులు తెలిపారు.

అలంపూర్: ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజా పాలనలో దరఖాస్తులు అందించి సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. అలంపూర్ మున్సిపాలిటీలోని 10వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది. వార్డులో ప్రజా పాలనకు 360 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ తెలిపారు.

రాజోళి: రాజోళిలో ప్రజాపాలనకు దరఖాస్తులు 3,258 వచ్చినట్లు ఎంపీడీఓ గోవిందురావ్ తెలిపారు.

ఉండవెల్లి: మండలంలోని బొంకూరులో 687 ద రఖాస్తులు, చిన్న ఆముదాలపాడులో 363 దరఖాస్తులు రావడంతో మొత్తం 1050 వచ్చినట్లు అధికారులు తెలిపారు.

అయిజ: మండలంలోని ఈడుగోనిపల్లి, ఉత్తనూరు, రాజాపురం, బైనిపల్లి గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని తహసీల్దార్, ఎంపీడీఓ సాయిప్రకాష్ పరిశీలించారు. ఈడుగోనిపల్లిలో 375, ఉత్త నూరులో 646, రాజాపురంలో 402, బైనిపల్లిలో 43 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో 945 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

శాంతినగర్: వడ్డేపల్లి మండలంలోని తిమ్మాజిపల్లి లో 293, వెంకట్రామనగర్‌లో 94 దరఖాస్తులు వ చ్చినట్లు ఎంపీడీఓ రవీంద్ర తెలిపారు. వడ్డేపల్లి మున్సిపాలిటీలో 10 వార్డులో 96 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు.

మల్దకల్: మండలంలోని బిజ్వారం, మద్దెలబండ గ్రామాలలో ఎంపీపీ రాజారెడ్డి, జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యారెడ్డిలు దరఖాస్తులు స్వీకరించారు. బిజ్వారంలో ఎంపీడీఓ కృష్ణయ్య, మద్దెలబండలో తహసీల్దార్ హరికృష్ణ దరఖాస్తులను స్వీకరించారు.

ధరూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందిస్తామని మాజీ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీదేవమ్మ అన్నారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొత్తపాలెం, కోతులగిద్ద, వామన్‌పల్లి, గుడ్డెందొడ్డి గ్రామాల్లో నిర్వహించారు. ఎంపీపీ నజీమున్నీసా బేగం గ్రామ సభలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో మొత్తం 1,663 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

రాజోళి: మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీ ఫౌండేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో తహసీల్దార్ జోషి శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. టీచర్ల కొరత, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, గదుల కొరత తదితర అంశాలపై వినతి పత్రం అందచేశారు.

గట్టు: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ విజయ్‌కుమార్ తెలిపారు. చా గదోణలో ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించారు. ఆరగిద్దలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, సర్పంచు యోగేశ్వరి పాల్గొన్నారు. లబ్ధిదారుల నుంచి తహసీల్దార్ ధనుంజయ దరఖాస్తులు స్వీకరించారు. ముచ్చోనిపల్లెలో డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ దరఖాస్తులు స్వీకరించారు. మూడు గ్రామాల్లో 1887 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

కేటీదొడ్డి: మండల కేంద్రం, సోంపురం, తూర్పుతండా, సుల్తాన్‌పురంలో గ్రామ సభలు నిర్వహించారు. తహసీల్దార్ సరితారాణి, ఎంపీడీఓ మహ్మద్ అజార్ మోహిద్దీన్‌లు దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 1023 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.



అలంపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, కమిషనర్ నర్సయ్య



కొత్తపాలెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న బండ్ల లక్ష్మీదేవి, నజీమున్నీసాబేగం



చాగదోణలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ, అధికారులు



వెంకట్రామనగర్‌లో..



అయిజలో దరఖాస్తుల స్వీరరిస్తున్న తహసీల్దార్ షహిదాబేగం



రాజోళిలో..



సోంపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ఉన్నత స్థాయికి ఎదగాలి



కేక్‌కట్ చేయిస్తున్న డీడబ్ల్యూఓ ముషాయిదాబేగం



లూయి బ్రెయిలీకి నివాళులర్పిస్తున్న లైఫ్ చేంజ్ ఫౌండేషన్ సభ్యులు

గద్వాల అర్బన్: విద్యార్థులు మంచిగా చదువుకోని భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని డీడబ్ల్యూఓ ముషాయిదాబేగం తెలిపారు. గురువారం జిల్లా కేంద్రం రాఘవేంద్ర కాలనీలోని అంధుల పాఠశాలలో లూయి బ్రెయిలీ 215వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయి బ్రెయిలీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డీడబ్ల్యూఓ హాజరై మాట్లాడారు. లూయి బ్రెయిలీ అంధుల లిపి ప్రదాత అని అన్నారు. లిపిని కొనుగొని అంధుల కళ్లలో వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రంగన్న, సిబ్బంది, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు ఉన్నారు. లైఫ్ చేంజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంధుల పాఠశాలలో లూయి బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ పరశురాముడు, సభ్యులు పాల్గొన్నారు.

ఆల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

అలంపూర్: ఆల కుటుంబాన్ని ఎమ్మెల్యే విజయుడు పరామర్శించారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శివవర్ధన్‌రెడ్డి బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు భూత్పూరు మండలం అన్నాసాగర్‌కు వెళ్లి శివవర్ధన్‌రెడ్డి భౌతికాయానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు మత్స్య శాఖ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, నాయకులు గోపాల్‌రెడ్డి, రఘురెడ్డి, పరశురాం ఉన్నారు.

రిటైర్డ్ వీఆర్‌ఓ మృతికి సంతాపం

అయిజ: మండలంలోని చిన్న తాండ్రపాడుకు చెందిన పౌరహక్కుల సంఘం నేత దివంగత పురుషోత్తం అన్న రిటైర్డ్ వీఆర్‌ఓ జయంతి బాబురావు (71) అనారోగ్యంతో మృతిచెందడంతో పలువురు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం, గద్వాల మాజీ ఎమ్మెల్యే భరతసింహారెడ్డి, పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.

ఉప్పులో అయోడిన్ పరీక్షలు



అయోడిన్ పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

మానవపాడు: ఉప్పులో అయోడిన్ ఉందా? లేదా అనే పరీక్షలు నిర్వహిస్తున్నామని డాక్టర్ రిజ్వానా తాన్విర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఉప్పులో అయోడిన్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశానుసారం ఆరోగ్యకేంద్ర పరిధిలోని 22 గ్రామాల్లోని 461 ఇళ్లలో, 45 కిరాణం షాపుల్లో, 8 హాస్టళ్లలో, 51 అంగన్‌వాడీ సెంటర్లలో ఉప్పులో అయోడిన్ పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. 438 సెంటర్లలో పరీక్షించిన ఉప్పులో అయోడిన్ ఉందని, 127 సెంటర్ల ఉప్పులో అయోడిన్ లేదని గుర్తించామన్నారు. అయోడిన్ లేని సెంటర్లలో అయోడిన్ ఉన్న ఉప్పును వాడాలని, అయోడిన్ లేని ఉప్పు వాడితే థైరాయిడ్ వస్తుందన్నారు. దాని వల్ల కలిగే నష్టాలను ఆయా సెంటర్ల వారికి వివరించామన్నారు. కార్యక్రమంలో సత్యానారాయణ, చంద్రన్న, సంధ్యారాణి, తిరుమల్‌రావు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ యూనివర్సిటీలు నిర్వీర్యం



మాట్లాడుతున్న కిరణ్

గద్వాల అర్బన్: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని ఎస్ ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీవిద్య ఒకేషనల్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల తదితర కళాశాలల్లో కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణకు మార్చి 12న చలో ఢిల్లీ చేపట్టామని, ఈ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వంశీ, సూర్య, మహేష్, రాకేష్ ఉన్నారు.

సంతలో వసతులు కరువు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- సాయంత్రమైతే దీపాలు కరువు
- పట్టించుకోని అధికారులు



మానవపాడులో వారంతపు సంత

మానవపాడు: పంచాయతీలకు ఆదాయవనరుగా ఉన్న వార సంతలో తగిన వసతులు కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమౌతోంది. ప్రతి బుధవారం మండల కేంద్రంలో వారసంతను నిర్వహిస్తారు. ఈ వారసంతకు వివిధ గ్రామాల నుంచి వ్యాపారులు, రైతులు కూరగాయలు అమ్మేందుకు వస్తుంటారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక స్థలాలు, షెడ్లు లేవు. ఇరువైపులా డేరాల లేవు. వ్యాపారులకు, సంతకు వచ్చే ప్రజలకు వార సంతలో కనీసం తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక నానా అవస్థలు పడాల్సి వస్తోంది. కొన్ని సంవత్సరాలుగా వారసంతలో మౌలిక వసతులు కల్పించాలని వ్యాపారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొన్నేళ్ల క్రితం సంతను మానవపాడు మండల కేంద్రం గాంధీచౌక్ వద్ద నిర్వహించేవారు. మూడేళ్ల నుంచి రైతు వేదిక పక్కన వారసంత నిర్వహిస్తున్నారు. సాయంత్రం అయిందంటే విద్యుత్ దీపాలు లేక చీకటిమయంగా మారుతుంది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కనీసం ఐమస్ట్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తే వెలుతురు ఉంటుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. వర్షాకాలంలో ఇబ్బందులు వర్ణాతీతంగా ఉంటాయని వ్యాపారులు వాపోతున్నారు.

సంతలోనే కొనుగోళ్లు..

మారుమూల గ్రామాల్లో నిర్వహించే వార సంతలకు పల్లెటూరి సూపర్ మార్కెట్లుగా పేరుంది. గ్రామాల్లో నిర్వహించే వారసంతల్లో కూరగాయలు, దుస్తులు, నిత్యవసర సరుకులకు సంబంధించిన వస్తువులు అన్ని ఒకే చోట లభిస్తాయి. ఈ సంతకు మండలంలోని గోకులపాడు, చెన్నిపాడు, మానవపాడు, అమరవాయి, పెద్ద ఆముదాలపాడు, నారాయణపురం, జల్లాపురం, బోరవెల్లి, పోతులపాడు, కలుకుంట్ల గ్రామాల ప్రజలు వస్తుంటారు. సంతలోనే విక్రయాలు జరుగుతుంటాయి.

నీడ కరువు



నేను ప్రతి వారసంతకు వివిధ గ్రామాలకు వెళ్తుంటాను. మండల కేంద్రంలో నిర్వహించే సంతలో ప్రతి బుధవారం కరెపాకు, అల్లం, కోతిమిర, నిమ్మకాయలు అమ్ముతాను. సంతలో నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి అయిందంటే ఎంతో కొంతకు అమ్ముకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. వెలుతురు లేక తీవ్ర అవస్థలు పడుతున్నాం. అధికారులు స్పందించి సమస్య తీర్చాలి.

– ఆంజనేయులు, వ్యాపారి, మానవపాడు

వసతులు కల్పించండి



ప్రతి బుధవారం నిర్వహించే వారసంతకు తప్పకుండా వస్తుంటా. సంత మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– గోపాల్, గోకులపాడు

అధికారులు చర్యలు తీసుకోవాలి



వారసంతలో సమస్యలపై అధికారులు చర్యలు తీసుకోని ప్రజలకు, వ్యాపారులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. గ్రామ పంచాయతీ ఆధీనంలో సంత స్థలం ఉంది. అధికారులు ప్రతి వారం నిర్వహించే సంతను అభివృద్ధి చేసేలా వ్యాపారులకు డేరాలు, విద్యుత్ దీపాలను, మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

– నాగేష్, మానవపాడు

ఇద్దరిపై కేసు నమోదు

శాంతినగర్: ప్రభుత్వ అధికారిపై దురుసుగా ప్రవర్తించిన ఇద్దరిపై కేసు నమోదైనట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. రామాపురం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి మాల లక్ష్మన్న బుధవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ముగించుకొని వచ్చిన దరఖాస్తులను గ్రామ పంచాయతీలో భద్రపరచడానికి వెళ్లాడు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన బోయ ఆంజనేయులు అతని బావమరిది శేఖర్ పంచాయతీ కార్యదర్శి మోటార్‌సైకిల్‌ను అడ్డగించి బూతులు తిట్టి, కులం పేరుతో దూషించి కర్రతో దాడి చేశారు. గురువారం పంచాయతీ కార్యదర్శి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు విచారణ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నరేష్ పేర్కొన్నారు.

పంచాయతీ భవనాలు నిర్మాణమయ్యేనా?

- ఏడు గ్రామాలకు భవనాలు మంజూరు
- ఇంకా స్థల సేకరణలోనే..



ర్యాలంపాడ్‌లో నిర్మాణం పూర్తి కావచ్చిన గ్రామ పంచాయతీ భవనం

అలంపూర్ రూరల్: అలంపూర్ మండలంలోని గ్రామాలలో గ్రామ పంచాయతీ భవనాలు లేక పాఠశాల దగ్గర, అద్దె భవనాలలో సర్పంచ్‌ల పాలన కొనసాగుతోంది. మండలంలోని జిల్లెలపాడ్, ర్యాలంపాడు గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణంలో ఉన్నది. కాశీపూర్, శింగవరం-2, కోనేరు, భీమవరం, భైరన్‌పల్లిలో భవనానికి మార్క్ ఆప్ అయింది. ఏడు గ్రామాలకు భవనాలకు నిర్మా ణం కోసం ఒక్కో గ్రామ పంచాయతీకి ఎన్ ఆర్‌ఈజీఎస్ నుంచి రూ.20 లక్షల చొప్పున రూ.కోటీ20 లక్షలు మంజూరయ్యాయి. నిధులు మంజూరై నెల లు గడుస్తున్నా ఇంత వరకు అధికారులు స్థల సేకరణలోనే ఉన్నారు. ర్యాలంపాడ్, జిల్లెలపాడ్ గ్రామాలలో పనులు వేగంవంతంగా పూర్తి కావస్తున్నాయి. భీమవరం, భైరంపల్లి గ్రామాల్లో గ్రామ పంచా యతీ భవనాలు లేక ప్రభుత్వ పాఠశాలలోని గదులలో కొనసాగుతున్నాయి. కోనేరులోని గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరింది. శింగవరం-1 గ్రామానికి భవనం మంజూరు కావల్సి ఉంది. గ్రామాల అభివృద్ధికి కోట్ల నిధులు మంజూరైనా వాటికి సంబంధించిన పనులు వేగవంతం కావడంలేదు.

స్థల సేకరణ చేపడుతున్నాం..

ఏడు గ్రామ పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. వాటిలో ర్యాలంపాడ్, జిల్లెలపాడ్ గ్రామ పంచాయతీ భవనాలు పూర్తి కావచ్చాయి. మిగితా వాటికి స్థల సేకరణ చేస్తున్నాం. త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

– గోవిందరావు, ఎంపీడీఓ